తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 211
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం 13-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories

Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009




# నిన్నటి నిర్లక్ష్యాన్ని చేధిస్తూ.. రేపటి భవితవ్యానికి భరోసా ఇస్తూ..



- కోటి మంది మహిళా శక్తి కళ్లల్లో కోటి కాంతుల ఆనందం చూసే సంకల్పం
- వచ్చే ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- మహిళా సంఘాల కోసం 100 మార్కెట్లు
- కాంగ్రెస్ సర్కార్ పై కేసీఆర్, మోదీ కుట్రలు
- ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇండ్లు

# కాంగ్రెస్ అవినీతి కుంభ కోణాల పార్టీ




- కాంగ్రెస్ పార్టీ దేశంలో 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడింది
- సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మేం చెప్పేది అవాస్తవమని చెప్పాలి
- తెలంగాణా సిఎం రేవంత్ కు సవాలు విసిరిన అమిత్ షా
- సీఏఏను అమలు చేసి పాక్, బంగ్లాదేశ్ శరణార్థులకు న్యాయం చేశాం
- ఇండియా కూటమి కేవలం కుటుంబ పార్టీల కూటమి
- బ్రష్టాచార్ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ రాష్ట్రంలో అనేక అవినీతి కి పాల్పడింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుంభకోణాల లిస్ట్ ను చదివి వినిపించారు. అమిత్ షా
- తెలంగాణలో 12కంటే ఎక్కువ సీట్లు గెలవాలి
- విజయం సాధించే వరకు ఏ బీజేపీ కార్యకర్త విశ్రమించకూడదు
- కేంద్రమంత్రి అమిత్ షా పిలుపు




# నమ్ముకున్న నేతలకు అండగా ఉండాలి

**జయభేరి, కరీంనగర్, మార్చి 12:**

పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి నేటినుంచి శ్రీకారం చుట్టారు కేసీఆర్. దీనికోసం ప్రచారానికి సన్నద్ధం అవుతుంది. బీఆర్ఎస్కి సెంటిమెంట్గా కొనసాగుతున్న కరీంనగర్ కేంద్రంగా ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారు బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ . ఇవాళ కరీంనగర్లోని SRR కాలేజీలో జరిగే కధనభేరి సభకి హాజరయ్యారు కేసీఆర్. పదవుల కోసం పార్టీలు మారే వారికోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కొందరు నేతలు అధికారం ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటారని, అలాంటి వారిని చూసి పార్టీని నమ్ముకున్న నేతలు ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నియోజకవర్గాల వారీగా భేటీలు నిర్వహిస్తున్న కేసీఆర్.. .చెరువు నిండినపుడు కప్పలు చేరినట్లు, అధికారం ఉన్న చోటకు వలసలు సహజమని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. కొందరు నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లడం బీఆర్ఎస్కే మేలు చేస్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారని, అన్ని స్థాయిల్లో పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్ పేరు ప్రకటించారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మొట్టమొదటి ఎన్నికల సభ కావడంతో కేసీఆర్ ప్రసంగంపైనా ఆసక్తి నెలకొంది. కదనభేరి సభకోసం ఇప్పటికే కరీంనగర్ను జెండాలు...

...మిగతాది 2 లో




# ఈ ఏడాదిలో సింగరేణి లో 1900 ఉద్యోగాల భర్తీ

- నూతన గనుల ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి
- సింగరేణిలో బీసీ లైజన్ ఆఫీసర్ నియామకం
- సింగరేణి ద్వారా మరో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు
- సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 800 మెగావాట్ల ప్లాంటు కు త్వరలో శంకుస్థాపన
- రామగుండం బీ పవర్ ప్రాజెక్టు స్థానంలో మరో 800 మెగావాట్ల ప్లాంట్...
- సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణంపై పరిశీలన
- సింగరేణిని కాపాడి అభివృద్ధి చేసే బాధ్యత మాదే
- సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే మా ధ్యేయం
- సింగరేణి సంపద పెంచడం.. కార్మికులకు పంచడమే మా లక్ష్యం
- హైదరాబాద్లో సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు ప్రకటన
- గత మూడు నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో
- సింగరేణిలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు.. సీఎండీ ఎన్.బలరామ్

## సికింద్రాబాద్ – విశాఖ మధ్య మరో వందే భారత్ రైలు

- వర్చువల్గా పచ్చజెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ



**జయభేరి, న్యూఢిల్లీ మార్చ్ 12**

దక్షిణ మధ్య రైల్వే సారథ్యంలో మరో రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు పట్టాలెక్కాయి. సికింద్రాబాద్ – విశాఖ మధ్య ఇప్పటికే వందే భారత్ రైలు నడుస్తుండగా, నేటి నుంచి మరొకటి అందుబాటులోకి వచ్చింది. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కొన్ని స్టేషన్లను కలుపుతూ కలబురగి – బెంగళూరు మార్గంలో కొత్త ఎక్స్ప్రెస్ రైలుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వీటితో పాటు మొత్తం 10 వందే భారత్ రైళ్లను అహ్మదాబాద్

...మిగతాది 2 లో




## హైదరాబాద్ లో 22 ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం

**జయభేరి, హైదరాబాద్, మార్చి 12 :**

తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రయత్నిస్తోంది. రోడ్డు ట్రాన్స్ పోర్టు సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్లోని నెక్లెస్రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు...ఆగస్టు

...మిగతాది 2 లో

## ప్రాచీన వారసత్వ సంపద అందరి బాధ్యత

- ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రేపటి భవితవ్యానికి భరోసా ఇస్తూ..

కేసీఆర్, కేటీఆర్, కవిత.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని అంటున్నారని, నేనంత పాపం ఏం చేశా? మీ అవినీతి సొమ్ములో వాటా అడిగానా? అంటూ సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగంగా మాట్లాడారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో 'మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ పథకం ద్వారా వడ్డీ లేకుండా రుణాలను మహిళలకు అందిస్తున్నామన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేసీఆర్ 7 లక్షల కోట్ల అప్పు చేసి నా నెత్తిన పెట్టి పోయిండన్నారు. ఈ సంసారాన్ని చక్కదిద్దుకుంటూ ఒక్కొక్క చిక్కుముడి విప్పుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానంటూ కేసీఆర్ పదేళ్లు ఆశ చూపి మోసం చేశారని విమర్శించారు. సోనియా గాంధీపై నమ్మకంతో, కాంగ్రెస్పై భరోసాతో ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. ప్రభుత్వాన్ని పడగొడతామని చెప్పే నేతల్ని మహిళలంతా చీపురు తిరగేసి కొట్టండని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కట్టెల పొయ్యితో మహిళల కష్టాలను చూసిన సోనియాగాంధీ.. దీపం పథకం కింద రూ.1500లకే కొత్త గ్యాస్ కనెక్షన్లు అందించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.400 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. కేసీఆర్ పదేళ్లపాటు మహిళల పట్టించుకోలేదని, అందుకు వారి ఉసురు తగిలి పదవి పోగొట్టుకున్నారని విమర్శించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. కేసీఆర్, మోదీ కలిసి రూ.400 గ్యాస్ సిలెండర్ను రూ.1200 చేశారని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ సర్కార్ మహిళలకు గ్యాస్ భారం కావొద్దని రూ.500కే అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా 100 మార్కెట్లు నిర్మించి, వారి ఉత్పత్తుల విక్రయం కోసం ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి స్థానంలో పాలమూరు బిడ్డను చూసి కొందరికి కడుపు మండుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి మోసం చేసిన మోదీకి ఎందుకు ఓట్లు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో 63 లక్షల మంది సభ్యులుని, రానున్న రోజుల్లో కోటి మంది మహిళలు చేరాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కోటి మందిని కోటీశ్వరులను చేస్తే మన రాష్ట్రం బంగారు తెలంగాణ అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ప్రగతికి విధాన పత్రం విడుదల చేశారు. లక్ష మంది ఆడబిడ్డలతో సమావేశం ఏర్పాటు చేయాలని 48 గంటల ముందు చెబితే మీరంతా హాజరై మహిళా శక్తిని నిరూపించారు. మీ శక్తి మీద నాకు నమ్మకం ఉంది. నెల రోజుల్లో మహాలక్ష్మిలకు షాపులను ఏర్పాటు చేసి వాటి చట్టబద్ధత కల్పించి పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. మీ కష్టాలను చూసే ఆడబిడ్డలకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే ఆరు గ్యారెంటీలను తీసుకొచ్చామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించే మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇచ్చే గృహజ్యోతి పథకం, ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం, ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని ఇందిరమ్మ ఇండ్లు, వారి కన్నీళ్లు తుడవాలని రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు సీఎం వివరించారు. వచ్చే ఐదేళ్లలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

## కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాల పార్టీ

కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాల పార్టీ అని కేంద్రమంత్రి అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మేం చెప్పేది అవాస్తవమని చెప్పాలని సవాలు విసిరారు. హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొని బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మజ్లిస్ పార్టీకి ఆప్తమిత్రుడు అని అమిత్ షా అన్నారు. అందుకే అక్బరుద్దీన్ ఓవైసీని ప్రొటెం స్పీకర్ను చేశారని ఆరోపించారు. సీఏఏను అమలు చేసి పాక్, బంగ్లాదేశ్ శరణార్థులకు న్యాయం చేశామని తెలిపారు. సీఏఏను కాంగ్రెస్, మజ్లిస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. సీఏఏ ఈ అమలుతో ముస్లింల పౌరసత్వం రద్దవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ మరోసారి ప్రధాని కావాలని, బీజేపీ 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తెలంగాణలో 12కంటే ఎక్కువ సీట్లు గెలవాలని సూచించారు. ఇందుకోసం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణలో 12 పార్లమెంట్ సీట్లు గెలుస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటే కాంగ్రెస్, బీఆర్ఎస్ కుంభకోణాల లిస్ట్ ను అమిత్ షా చదివి వినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి స్పీకర్ను ఎంఐఎం నేతను చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయదన్నారు. కాంగ్రెస్ పార్టీ 2జీ, కామన్ వెల్త్ గేమ్స్తో పాటు అనేక రంగాల్లో అవినీతికి పాల్పడిందన్నారు. మోదీ ఇచ్చిన అన్ని గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో రోజు పాకిస్థాన్ నుంచి మిలిటెంట్లు చొరబడేవారు.. కానీ గత పదేళ్లుగా రెండు సార్లు దేశంలో చొరబడలేదన్నారు. పేలుళ్ళకు పాల్పడితే పాకిస్థాన్లోకి చొచ్చుకు వెళ్లి బుద్ధి చెప్పామన్నారు. సీఏఏ చట్టంతో ఏ ఒక్క దేశ పౌరుడి పౌరసత్వం పోదన్నారు. పౌరసత్వం ఇచ్చే చట్టం కానీ.. తీసేసే చట్టం కాదు ఓవైసీ, ఖర్గేలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రాజెక్టులను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేసారు. విజయం సాధించే వరకు ఏ బీజేపీ కార్యకర్త విశ్రమించకూడదని అమిత్ షా పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి మహిళలను కలిసి బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. వందేళ్ల స్వతంత్ర దినోత్సవం వరకు దేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలిపేందుకు అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతి కార్యకర్త తానే మోదీ అనుకుని పనిచేయాలి.

## మరో వందే భారత్ రైలు

నుంచి ప్రధాని వర్చువల్గా ప్రారంభించారు. సికింద్రాబాద్ - విశాఖ, కలబురగి - బెంగళూరు, లక్నో - డెహ్రాడూన్, పాట్నా - లక్నో, న్యూ జల్పాయ్ గుడి - పాట్నా, పూరి - విశాఖపట్నం, రాంచీ - వారణాసి, ఖజురహో - ఢిల్లీ, అహ్మదాబాద్ - ముంబై, మైసూర్ - చెన్నై మార్గాల్లో మొత్తం 10 రైళ్లను మోదీ ప్రారంభించారు. మొత్తంగా వందే భారత్ రైళ్ల సంఖ్య 51కి చేరింది. ఇవి 45 మార్గాల్లో పరుగులు తీస్తున్నాయి. ఈ సందర్భంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో కొన్నింటిని జాతికి అంకితం చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 9 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్ రెస్టారెంట్లను మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. కొల్లం - తిరుపతి మెయిల్ ఎక్స్ప్రెస్, పలు మార్గాల్లో రెండో లైను, మూడో లైను, గేజ్ మార్పిడి, బైపాస్ లైన్లను ప్రారంభించారు.

## 22 ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం


నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా...565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలు ఉచిత ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనియాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకి ధన్యవాదాలు చెప్పారు సజ్జనార్. ప్రభుత్వం ఇప్పటికే చాలా కొత్త బస్సులు విడుదల చేసిందన్న ఆర్టీసీ ఎండీ, ఇప్పుడు మరో 22 కాలుష్యరహిత బస్సులు ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ప్రారంభించిన ఎలక్ట్రికల్ నాన్ ఏసీ బస్సులు మహలక్ష్మి పథకానికి అనుసందానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుండటంతో...ఆర్టీసీ బస్సులు అన్ని కిక్కిరిసిపోతున్నాయి.

# ఎడపెడ మీటింగులు జనం బేజారు..

# కాంగ్రెస్ లో అంతర్గత పోరు!?

## నెక్స్ట్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ లో ఎవరు?

**తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల వేడి రాజుకుంది. ఒకవైపు బిజెపి భాగ్యనగరంలో మీటింగ్లు ఏర్పాటు చేసుకొని ఉపన్యాసాలు గుప్పిచ్చి కొట్టింది. ఇంకోవైపు బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ లో మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి సమర శంకర అని పూరించింది. ఈ రెండిటి మధ్య రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళా లకు వడ్డీలేని రుణాలను ఇప్పించే విషయంలో మీటింగ్ ను ఏర్పాటు చేసి మరో పథకాన్ని ప్రవేశపెట్టారు. మొత్తానికి మీటింగ్ ల మీద మీటింగులు ఎడపెడ జరిగి జనం బేజారు అయిపోయారు. ఈ విషయాలపై 'జయభేరి' సగర్వంగా అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ....**




✍ **జయభేరి, హైదరాబాద్ :**

భారతదేశంలో పార్లమెంటు ఎలక్షన్లు సమీపిస్తున్న కొద్ది ఒకవైపు ఎన్నికల కోడ్ ఇవ్వాళ!? రేపా!? అనే సందిగ్ధంలో కొందరు ఉంటే! మరికొందరు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని చక చక పనులను ముగించుకునే ప్రయత్నంలో మునిగి తేలుతుంటే! రాజకీయ నాయకులకు మాత్రం గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. భాగ్యనగరంలో ఒక్కరోజే ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు ప్రతిపక్ష పార్టీ కెసిఆర్ మీటింగ్ మరోవైపు బిజెపి అమిత్ షా పర్యటన మొత్తానికి భాగ్యనగరం మీటింగులతో అట్టుడికి పోయింది.

ఇక మొట్టమొదలు కేసీఆర్ సమర శంఖారావం గురించి ఒక్కసారి విశ్లేషణ చేసుకుంటే.. కెసిఆర్ రాకముందు సార్ 10 నిమిషాల్లో వస్తున్నాడు అని ఇంకా ముఖ్యమంత్రి నీ అనుకునే ప్రయత్నంలోనే సభ సభ్యులంతా కేసిఆర్ కోసం ఆసక్తిగా ఎదురు చూడ సాగారు. ఇక ఎమ్మెల్యే పదవి నుంచి వైదొలిగిన రసమయి బాలకిషన్ మళ్ళీ మైకందుకొని పాత పాటే మొదలెసుకున్నాడు... కనీసం సిగ్గు లజ్జ మానం మర్యాద అన్ని వదిలేసి మళ్లీ అయోడివా నువ్వు అమ్మోడివా అంటూ పాత పాటనే అందుకున్నాడు. ఇంకా ముందుకు ఒక కడిగేసి జానపద పాటలు పాడాడు. అసలు అది కేసీఆర్ మీటింగ్ అనుకున్నాడు లేదంటే ఓ టీవీ రియాలిటీ షో అనుకున్నాడు తెలియదు కానీ బాగా దొంగతనంగా మెక్కిన నక్క పూల ఎలా పెడుతుందో అలా కారు కూతలు కూస్తూ తన అక్కసను పాటల రూపంలో వేదిక మీద వెళ్ళబోసుకున్నాడు బాలకిషన్.... ఈయన పాటలు నచ్చక వాళ్ళ పార్టీ పెద్దలే కరీంనగర్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న వినోద్ పాటను ఒకసారి మేము వేసుకుంటాం ఆగు అన్నదాత ఆయన వాగుడుకు మూత పడలేదంటే అతిశయోక్తి కాదు..

ఈగ కేసీఆర్ వచ్చిన తరువాత మళ్లీ సన్నాసులు అనే పదాలను మొదలు వేసుకుంటూ మమ్మల్ని అంటరా తెలంగాణ అంటే టిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ అంటే తెలంగాణ అన్నట్టుగా ప్రజలను మరోమారు మంత్రముగ్ధుల్ని చేసే ప్రయత్నం చేశారు. ఇంకొక అడుగు ముందుకేస్తూ ఇక టీవీలల్ల చర్చ వేదికలలో కూర్చొని కాలేశ్వరం ప్రాజెక్టు గురించి దాని గొప్పదనాన్ని గురించి ఈయన దాన్ని ఎలా నిర్మించాలి అనుకున్నాడు ఎలా నిర్మించాడు అన్ని వివరాలు టీవీ చర్చలలో కూర్చొని ఇంటింటికి చెప్తాడట... నిజానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఇక్కడే కూర్చుంటా కురిసేసుకొని మరీ కూసోని పని చేపిస్తా అని చెప్పిన ఈ పెద్దమనిషి నడవలేని పరిస్థితిలో కూడా పరిగెత్తే గుర్రంలా మాట్లాడుతుంటే ఎలా నమ్మాలి అంటూ అభిమానుల్లోనే అలజడి మొదలైందట... మొత్తానికి కెసిఆర్ పెట్టిన కరీంనగర్ సభ దూడ బసవన్నల పేకాటలో జోకర్లా మారిపోయింది మిగిలిపోయింది..

ఇక బిజెపి మీటింగ్ లో పాతబస్తీకి ఎంపీ అభ్యర్థిగా టిఆర్ఎస్ నుంచి ఎంపికైన మాధవి లత మహిళా శక్తి గురించి సంబోధిస్తూ మేము తల్లిలా ప్రేమిస్తాం కడుపు నింపుతాం అంటూ హిరణ్యకశ్మిని చంపాం, వాళ్లను చంపాం వీళ్లను చంపాం అంటూ మహిళా శక్తిని మరొక మారు ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేసిన మాధవి లత మాటల్లో అంత రాజకీయ పసల్ లేకపోవడంతో ప్రజలు ముఖ్యంగా బీజేపీకి చెందిన కార్యకర్తలు అభిమానులు అమిత్యాన్ని చూడడానికి వచ్చిన ప్రజలందరూ హుసురుమంటూ నిట్టూర్పు తీశారు. పాతబస్తీలో ఎంఐఎం పార్టీకి చెందిన అభ్యర్థి పై హిందూ భావజాలంతో ఎంపీ అభ్యర్థిలో బిజెపి నుంచి దిగిన మాధవి లత ప్రారంభ దశలోనే ఎంపీ సీటు కొట్టేద్దామనుకుందో ఏమో తెలియదు కానీ బిజెపి బలి పశువును చేసింది అని చెప్పక తప్పదు. ఎందుకంటే పాతబస్తీ నుంచి రాజాసింగ్ బిజెపి నుంచి ఏకధాటిగా విజయం గా మోగిస్తుంటే అదే విజయపథంలో నడిపించడానికి మహిళా శక్తిని మేము తీసుకొచ్చాం అని బిజెపి చెబుతున్నప్పటికీ మాధవి లత విరించి హాస్పిటల్ కు చెందిన చైర్మన్ కాబట్టి కాస్త కూసో కరెన్సీ కట్టలు సమర్పించుకుందో ఏమో తెలియదు కానీ ఏకంగా ఎంపీ సీటుకు ఎరవేసింది. లేదా బిజెపి ఆమెను రాజకీయంలోకి దింపిందో తెలియదు కానీ మొత్తానికి బిజెపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా మాధవి లత ప్రసంగం ఆద్యంతో ఆసక్తిని కలిగించకుండా నిరాశక్తిని చూపిస్తూ మాట మాట్లాడితే హిందూ పురాణ చరిత్రను దేవి దేవతలను ఒక రాజకీయ మీటింగ్లో ప్రస్తావన తెస్తూ అదే పురాణాలను వదిలిస్తుంటే ఇక్కడ ఆధ్యాత్మిక చర్చ ఏదైనా నడుస్తోందా లేదంటే రాజకీయ మీటింగ్ ఏమైనా నడుస్తుందా అన్న అనుమానం వచ్చింది వీక్షకులకు... మొత్తానికి బండి సంజయ్ ఉపన్యాసం కాస్త ఘాటెక్కించిన 100 రోజుల్లో ఏం పని చేస్తాడు కాంగ్రెస్ ప్రభుత్వం మేము చూస్తాం అంటున్నారే కానీ మరి రెండు సార్లు ఎం ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఎలాంటి ఘనకార్యాలు చేశారు ప్రజలకు మాత్రం చెప్పే ప్రయత్నం చేయలేదు.. మొత్తానికి బీజేపీ ఏర్పాటు చేసుకున్న సభ కార్యక్రమం పూర్తిగా రామ భజన చేసింది తప్ప ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఏం చేస్తాము ఏంటో చెప్పలేకపోయింది. ఇక ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు బంగారు లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశం మొత్తం మోడీ కుటుంబం అంటూ ఏకంగా భారతదేశంలో అతి తెలివైనోడు అతి విజ్ఞానవంతుడు అతి బహు సంపన్నుడు అన్నట్టుగా ప్రధానమంత్రి మోడీని కీర్తిస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అవహేళన పట్టించాడు

మొత్తానికి బీజేపీ రామ భజన తప్ప మోడీ భజన వందేమాతరం జై భరతమాత ఈ మూడు నినాదాలతోనే అధికార పార్టీని బీఆర్ఎస్ ని తిట్టడమే పనిగా పెట్టుకుని తామేం చేస్తాము తామేం చేసాము అనే విషయాలను చెప్పడం మరిచిపోయి సభను జైశ్రీరామ్ తోనే ముగించుకున్నారు...


ఇక అధికార పార్టీ సీఎం రేవంత్ రెడ్డి వడ్డీ లేని రుణాలతో ఇస్తూ మరొక స్కీమును ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి సోనియా గాంధీ మనసు చలించి పార్లమెంటు తలుపులు దగ్గరేసి రాష్ట్రాన్ని ఇచ్చిందే తప్ప ఎవరో వెళ్లి చావు నోట్లో తల పెడితే తెలంగాణ రాలేదు అంటూ గట్టిగా కేసీఆర్కు చురకలంటించారు. అలాగే ఇప్పటివరకు మహాలక్ష్మి లకు ఎటువంటి సంక్షేమ పథకాలు ఫలాలు అందించాము వివరిస్తూ 500 కి గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఫ్రీ అనే సంక్షేమ పథకాలను పూర్తిగా మహిళలతో పంచుకున్నారు. 100 రోజుల్లోనే ఏ ఏ కార్యక్రమాలను విజయవంతంగా చేశారు వివరిస్తూ మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ టిఆర్ఎస్ నేతల కుటుంబాల్లో ఉన్న మహిళలు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఎంచక్కా ప్రయాణించొచ్చు అనే వ్యాఖ్యలు చేస్తూ ఘాటుగా చురకలంటించారు టిఆర్ఎస్ శ్రేణులకు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి 100 రోజులు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో ఈయన ప్రభుత్వం పై ఈయన అభిమానులే కొంత విమర్శలు చేసే ప్రయత్నం చేస్తున్న ఇంకా అవి తెర మీదికి రావడం లేదు...

ఎందుకంటే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రేవంత్ రెడ్డి జెన్కో ఎండి ప్రభాకర్ ను పిలిపించి మాట్లాడి అవినీతిని రాబట్టాలి అని క్యాబినెట్ మంత్రులకు ఆదేశాలు ఒక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన కనీసం ప్రభాకర్ రెడ్డి వచ్చిన దాఖలాలు లేవు నేను రాను అంటూ ఒక ప్రకటన చేసి 100 రోజులు గడుస్తున్న ఇంతవరకు ఆయనతో మాట్లాడింది లేదు అవినీతిని బయటపెట్టింది లేదు అని ఆరోపణలు గట్టిగా వినబడుతున్నాయి. అలాగే సిసిఎల్ చైర్మన్గా నవీన్ మెటల్ ఐఏఎస్ ను అత్యంత అవినీతిపరుడుగా ప్రతిపక్షంలో కూర్చున్న ఇదే రేవంత్ రెడ్డి ఆధారాలతో సహా చూపించిన అప్పుడు ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న తరువాత కూడా అదే ఐఏఎస్ ఆఫీసర్ ను ధరణికి ప్రత్యేక అధికారిగా పూర్తి అధికారాలను కట్టబెట్టడం ఏంటి అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న అత్యంత అవినీతిపరులు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఉండి తమ పనులు తామే చక్కబెట్టుకుంటూ ఇంకా కేసీఆర్ ప్రభుత్వం లోనే ఉన్నాం అనే ఆలోచనలతో పనిచేస్తున్నారు అనే ఆరోపణలు గట్టిగా వినపడుతున్నాయి...

ఇక ఇవన్నీ మీటింగులతో రాజకీయ నాయకుల మాటలు ఆకాశాన్ని అంటుతుంటే.

ఇంకోవైపు తెలంగాణ మంత్రులు ఒకే హెలికాప్టర్లో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్లడం అక్కడ స్వామివారిని అమ్మవారిని దర్శించుకోవడం ఆ తరువాత వరుస సంఖ్యలో కూర్చున్న సీట్లలో కొంత తేడా వచ్చి ఉపముఖ్యమంత్రి కింద కూర్చోవడం ఒక వైపు సోషల్ మీడియాలో ఈ విషయం రాద్ధాంతం చేస్తున్న నేపథ్యంలో మరో కొత్త వాదన పుట్టుకొస్తుంది.... ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాబోయే రోజుల్లో తెలంగాణ సీఎం గా కనిపిస్తాడా అనే సంకేతాలు తెరచాటు రాజకీయాలు గుట్టు బయట పడుతుంది... రెండున్నర సంవత్సరాలు రేవంత్ రెడ్డి రెండున్నర సంవత్సరాలు బట్టి విక్రమార్క తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండడానికి తర్జనభర్జనలు చేసుకొని చివరికి ఏఐసీసీ ప్రెసిడెంట్ కరిగే చెప్పడం ద్వారా ఇద్దరి నేతల ఒప్పందం మేరకు మొదలు రెండున్నర సంవత్సరాలు రేవంత్ రెడ్డి అధికారం చలాయిస్తున్నాడు అని మిగతా రెండున్నర సంవత్సరాలు కచ్చితంగా బట్టి విక్రమార్క తెలంగాణ ముఖ్యమంత్రిగా కనిపిస్తారని రాజకీయ ఊహాగానాలు తెలంగాణ రాష్ట్రంలో అంతర్గతంగా గుసగుసలు జరుగుతున్నాయి... ఎందుకంటే ఒక దళితుడిని అవమానించారు అన్న సంకేతాలు సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్న ఆయా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రం లేదు లేదు మేష రాజకీయాలకు తెరలేపుతుంది టిఆర్ఎస్ ప్రభుత్వం అంటూ వాదన చేస్తున్న ఇంకో వైపు సీఎల్పీ లీడర్గా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పని చేసిన మినిస్టర్గా బట్టి విక్రమార్క పాదయాత్ర ద్వారా పార్టీ పెద్దల మన్ననలను పొందుకున్నాడు. అనూహ్యంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షునిగా కావడం ఉన్నఫలంగా తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిపోయిన తర్వాత ఇప్పుడిప్పుడే బట్టి విక్రమార్క ముఖ్యమంత్రి కావాలి అని ఒక రాజకీయ వాదన బలం పుంజుకుంటుంది... ఎందుకంటే రేవంత్ రెడ్డి క్యాబినెట్ పరిధిలో అధికార వర్గాల్లో పూర్తిగా రెడ్డి సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. ఇంకోవైపు పేరుకే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క ఆయన రాజకీయ భవిష్యత్తు అద్దంలో చూసుకుంటున్నట్టుగానే అధికారాలు చెలాయిస్తున్న ఇంకోవైపు ఆయన వర్గానికి సంబంధించిన పార్టీ నేతలు పెద్దలు అభిమానులు కార్యకర్తలు మా బట్టి ముఖ్యమంత్రి కావాలి అనే వాదన లేకపోలేదు... మొత్తానికి కాంగ్రెస్ లో అంతర్గత పోరు ఉన్న పైకి మాత్రం గాంభీర్యంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న తీరు చూస్తుంటే ప్రజల మద్దతు రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువగా పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా కనిపిస్తోంది.

మొత్తానికి పార్లమెంటు ఎలక్షన్ల పుణ్యమా అని వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు రియల్ ఎస్టేట్ చేసుకునే పెద్దలు ఇలాంటివారు ఎప్పుడు ఎలక్షన్ కోడ్ వస్తుందో అని గుండె ను అదిమి పట్టుకొని చకచగా పనులు చేసుకుంటున్న ఈ తరుణంలో ఒకవైపు బిజెపి ఇంకోవైపు బీఆర్ఎస్ రెండు పార్టీలతో పాటు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్లు తెలంగాణలో మూడు పార్టీల రాజకీయ మీటింగుల తో రాష్ట్ర అట్టుడికి పోయింది.. ప్రజలు అన్ని మీటింగ్లు వింటున్నారు అందరి ప్రసంగాలు వింటున్నారు కానీ పార్లమెంటు ఎన్నికల్లో ఏ విధంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారో ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. ది టైమ్స్ ఈ టి జి అనే రాజకీయ సర్వే చేసిన ప్రకారంగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 12 నుంచి 15 సీట్లు పొందుకునే అవకాశం ఉందనే సంకేతాలు విడుదల చేశాయి... ఇక బిజెపి టిఆర్ఎస్ కు ఎన్ని సీట్లు వస్తాయో ప్రజలే నిర్ణయించాలి.... ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణీతలు కాబట్టి వారి అభిప్రాయం మేరకే ప్రజాస్వామ్యం మనుగడ పరిఢవిల్లుతోంది.



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## ప్రాచీన వారసత్వ సంపద..

రేగొండ, మండలం పండవులగుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని మన వారసత్వ సంపదను, ఇతర వనరులను కాపాడడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పనిచేస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందుగానే 174 సంవత్సరాల క్రితం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందన్నారు. పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పాండవుల గుట్ట లాంటి ప్రాంతాలలో జియో హెరిటేజ్ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని, వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించు కుంటున్నామని కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గూర్చి తెలిపేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోవు రోజుల్లో సైంటిస్టులుగా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షిణ ధృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తుపూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## అండగా ఉండాలి

బ్యానర్లతో గులాబీమయం చేశారు పార్టీ శ్రేణులు. మొత్తానికి నేటినుంచి తెలంగాణలో ఎన్నికల వేడి మొదలుకానుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్ పేరు ప్రకటించారు. మొట్టమొదటి ఎన్నికల సభ కావడంతో కేసీఆర్ ప్రసంగంపైనా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే పలు ప్రాంతాలలో నీటి ఎద్దడితో రైతులు బాధపడుతున్నారు. ఈ అంశాన్ని కేసీఆర్ ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది. అదే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కూడా బీఆర్ఎస్ నేతల తీరుపైనా తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ సభ ద్వారా రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇవ్వనున్నారు కేసీఆర్. బహిరంగ సభని సక్సెస్ చేసి తమ సత్తాని చాటేందుకు బీఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టారు. ఇప్పటికే నగరం అంతా గులాబీ జెండాలతో నింపేశారు. భారీ కటౌట్లు హోర్డింగ్లు ఏర్పాటు చేశారు. ఈ సభలో కేసీఆర్ ప్రసంగం సాగు, త్రాగునీరుపై ఉంటుందని ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ చెబుతున్నారు.

# ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో 1900 ఉద్యోగాల భర్తీ

**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని.. మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్లో గెస్ట్ హౌస్ లేకపోవడం బాధాకరమని.. కార్మికులు, అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వహిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అలాగే రామగుండంలో ఉన్న జెన్ కో ఆధ్వర్యంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.





సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో సింగరేణి థర్మల్ సామర్థ్యం 2800 మెగావాట్లకు చేరుతుందన్నారు. అలాగే సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల 2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూల స్పందన లభించిందన్నారు.
అలాగే నైనీ గని ప్రారంభానికి ఉన్న అవాంతరాలను తొలగించేందుకు ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడించడం జరిగిందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని భారీ జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ లపై పవన విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సింగరేణి సమస్యలపై మానవీయ కోణంలో ముందుకు వెళ్తున్నామని... తాము తీసుకునే నిర్ణయాలన్నీ సింగరేణి ఉజ్వల భవిష్యత్తు బాటలు వేసేవిగానే ఉంటాయన్నారు. సింగరేణి సంపదను పెంచడమే తమ లక్ష్యమని.. అలా పెంచిన సంపదను కార్మికులకు పంచడమే ధ్యేయమని ప్రకటించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా డాక్టర్ బీఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు.
రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందనీ, ఈ సంస్థను అభివృద్ధి చేయడం, కొత్త ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు ఉన్న మాదిరిగానే బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ 134 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థకు హైదరాబాద్ లో సొంత గెస్ట్ హౌస్ లేదని, రాష్ట్ర ప్రభుత్వం వారు సొంత గెస్ట్ హౌస్ కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడమే కాక శంకుస్థాపనకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత 100 రోజుల్లో సింగరేణిలో కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంస్థను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలబెడతామన్నారు.
సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ అధ్యక్షతన జరిగిన శ్రీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్బాబు, హైదరాబాద్ మేయర్ శ్రీమతి విజయలక్ష్మి, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శ్రీ వివేక్, శ్రీ వినోద్, శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, శ్రీ ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎంపీ, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ శ్రీ అజారుద్దీన్, ప్రాతినిధ్య సంఘ నాయకులు శ్రీ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**జయభేరి, ఇల్లందు :**

ఆటోనగర్ ఆల్ మోటార్స్ వర్క్స్ యూనియన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఆటోనగర్ ఆల్ మోటార్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు కొండా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటోనగర్ యూనియన్ లో 17 విభాగాలతో ఏర్పాటు చేసుకున్నామన్నారు. పట్టణంలోకి లారీలు, ట్రాక్టర్లు వంటి వాహనాలు ఆంక్షలు నేపథ్యంలో రాకపోవడంతో పనులు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత పాలకులు ఆటోనగర్ కు స్థలాన్ని కేటాయిస్తామంటూ హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ఆటోనగర్ యూనియన్ కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. ఆటోనగర్ యూనియన్ కు స్థలాన్ని కేటాయించి ఒకే వద్దా



అన్ని విభాగాల వారు వృత్తులు చేసుకునే విధంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఆటోనగర్ యూనియన్ కు స్థల కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 17 విభాగాలతో ఒకే యూనియన్ గా ఏర్పడి ఐక్యంగా ముందుకు సాగడం హర్షనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును ఆటో యూనియన్ తరపున ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అక్కిరాజు గణేష్, యూనియన్ గౌరవ అధ్యక్షులు షఫీ, అజీమ్, అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొల్లమందల మల్లేష్, కోశాధికారి పోలు శ్రీనివాస్, సలహాదారులుగా అబ్దుల్ బారి, యాకూబ్, గౌస్, ఉపాధ్యక్షులుగా రఫీ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పే రివిజన్ కమీషన్ ఛైర్మన్.. పిఆర్ సిని కలిసిన టిఎస్ ఏటిఎఫ్ నాయకులు

**జయభేరి, ఇల్లందు :**

తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీర్ల కృష్ణబాబులు పి అర్సి 2023 కమీషన్ చైర్మన్ శివశంకర్ మాజీ ఐ ఎ ఎస్ ఎస్టీ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు న్యాయమైన, ఆమోదయోగ్యమైన హెచ్ అర్ ఏ, ఏ హెచ్ ఆర్ ఏ, ఎస్ సిఏ స్లాబ్ రేట్లు పెంచాలని కోరడం జరిగింది.
1). ప్రస్తుతం ఇస్తున హెచ్ ఆర్ ఏ ను 11 శాతం నుండి 15 శాతానికి పెంచాలని
2). ప్రస్తుతం ఇస్తున్న ఏ హెచ్యాహెచ్ అర్ ఏ 8 శాతం నుండి 12 శాతానికి పెంచి సీలింగ్ పద్ధతిని తొలగించాలని,



3) ఎస్ సి ఏ 2000 నుండి 5000 వరకు మధ్య స్లాబ్ రేట్లు పెంచాలని కోరుతూ తెలంగాణ పి అర్ సి కమీషన్ చైర్మన్ శివశంకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హెచ్ ఆర్ ఏ, ఏ హెచ్ ఆర్ ఏ, ఎస్ సి ఏ అలవెన్సులు ఏజెన్సీలో తక్కువగా ఉండడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు మైదానం, పట్టణ ప్రాంతాల్లో పనిచేయుట బదిలీల్లో వెళుతున్నారని దాంతో ఏజన్సీ ఏజన్సీ విద్యారంగం మరియు ఏజన్సీ ప్రాంతం అభివృద్ధికి టీచర్లు, ఉద్యోగుల కొరత ఏర్పడుతుందని, ఏజన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు హెచ్ ఆర్ ఏ పాటు అలవెన్సులు పెంచడం ద్వారా ఏజన్సీ ప్రాంతాల్లో వారు పని చేయుటకు ఆసక్తి చూపిస్తారని చైర్మన్ ని కోరడం జరిగింది. చైర్మన్ శివశంకర్ ప్రతి అంశం పట్ల సానుకూలంగా స్పందించి టి ఎస్ ఏ టి ఎఫ్ ప్రతిపాదనలు పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కోరం సంతోష్ కుమార్, నాయకులు బొగ్గుల లక్ష్మయ్య, పూనెం రమేష్, కారం రాంబాబు, దిలీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

▸ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**జయభేరి, ఇల్లందు :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇల్లందు మండల అధ్యక్షుడు గౌరీశెట్టి కృష్ణ ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో ప్రభుత్వ క్యాబినెట్ మీటింగ్ లో ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆమోదించినందకు మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరిశెట్టి కృష్ణ, పాబోలు మణికిరణ్, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరు సతీష్, యె లుగురి మధుబాబు, సైపా రాజ శేఖర్, ఆర్య వైశ్య రాష్ట్ర మహాసభ సభ్యత కమిటీ వైస్ చైర్మన్ అప్పన ఉమాశంకర్ తదితరులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటారన్నారు.

# రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన



**జయభేరి, ఇల్లందు :**

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామపంచాయతీలో అంతర్గత రోడ్ల నిర్మాణాల పనుల్లో భాగంగా డిఎంఎఫ్ నిధులతో మంజూరైన రూ.15 లక్షల సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, మండల ప్రధాన కార్యదర్శి ఆర్ఎం కిరణ్, మాజీ సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, తాటి చుక్కమ్మ, ఎంపీటీసీలు మండల రాము, పునెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ నాగార్జున, సప్పిది ప్రవీణ్, తాటి భిక్షం, ముక్తి కృష్ణ, సువర్ణపాక సత్యనారాయణ, శారద తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు

- 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం 22,500 కోట్లు
- ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇల్లు. లబ్ధి దారులను గ్రామ సభల్లో ఎంపిక
- కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు కేబినెట్ ఆమోదం
- 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు

1. ముదిరాజ్ కార్పొరేషన్
2. యాదవ కురుమ కార్పొరేషన్
3. మున్నూరుకాపు కార్పొరేషన్
4. పద్మశాలి కార్పొరేషన్
5. పెరిక (పురగిరి క్షత్రియ) కార్పొరేషన్
6. లింగాయత్ కార్పొరేషన్
7. మేరా కార్పొరేషన్
8. గంగపుత్ర కార్పొరేషన్.. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (EBC)
9. ఈబీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు
10. ఆర్య వైశ్య కార్పొరేషన్
11. రెడ్డి కార్పొరేషన్
12. మాదిగ, మాదిగ ఉప కులాల కార్పొరేషన్
13. మాల, మాల ఉప కులాల కార్పొరేషన్

- మూడు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు

కొమురం భీమ్ ఆదివాసి కార్పోరేషన్
సంత్ సేవాలాల్ లంబాడి కార్పోరేషన్
ఏకలవ్య కార్పోరేషన
మహిళా సాధికారితలో భాగంగా మహిళల కోసం ఔటర్ రింగురోడ్డు చుట్టు మహిళా రైతు బజార్లు ఏర్పాటు (మహిళలే రైతు బజార్లు నిర్వహిస్తారు)
అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు
ఆరోగ్య శ్రీ రేషన్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదు
ఇకనుంచి రేషన్ కార్డు నిత్యావసర సరుకులకు మాత్రమే ఉపయోగపడుతుంది.
92 శాతం రైతులకు వచ్చే మూడు రోజుల్లో రైతుభరోస పూర్తవుతుంది.

- 16 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం

ముదిరాజ్, యాదవ కుర్మ, లింగాయత్, పద్మశాలి, పెరక, బలిజ కార్పొరేషన్ల ఏర్పాటు... రెడ్డి, వైశ్య, మాదిగ, మాదిగ ఉపకులాల, మాల, మల ఉపకులాల కార్పొరేషన్ల ఏర్పాటు... 8ఏకలవ్య, బంజారా, ఆదివాసీ ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు... గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు
స్వయం సహాయక సబుగాల ఉత్పత్తుల మార్కెటింగ్ కు ఓ.ఆర్.ఆర్ పరిధిలో 25 ఎకరాల స్థలంలో వసతి (కాంప్లెక్స్) ఏర్పాటు. వచ్చే ఐదేళ్ళలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు 15 అంశాలతో కూడిన మహిళా శక్తి ప్రత్యేక పథకం ఏరాటు. 82008 డీఏస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించిన క్యాబినెట్. గత ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ తో కమిటీ.

# చేతన ఫౌండేషన్ సేవలు భేష్

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



**జయభేరి, ఇల్లందు :**

చేతన ఫౌండేషన్ నిర్వహించే సేవలు అమోఘమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సభ్యులు తుమ్మలపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సేవా కార్యక్రమంలో దాదాపు 50 మంది పేద కుటుంబాలకు తోపుడు బండ్లు, ఐదు కుట్టుమిషన్లు, ఇద్దరు నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు లాప్ టాప్ లను ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు చాలామంది సంపాదిస్తుంటారని సంపాదించిన డబ్బును పదిమంది పేద కుటుంబాలకు సేవ చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుందన్నారు. చేతన ఫౌండేషన్ సేవలు ఇల్లందులో విస్తృతంగా చేపట్టాలని ఫౌండేషన్ చైర్మన్ దంపతులు రవికుమార్ రేణుక లను కోరారు. అనంతరం సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ప్రజాకవి జయరాజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, తాతా గణేష్, వడ్లమూడి సురేష్, నవీన్, రషీద్, తాత సురేష్, ఇల్లందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే కు వినతి



**జయభేరి, ఇల్లందు :**

ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ మంగళవారం కోరం కనకయ్య కు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జటంగి వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి లు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని అన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జీతాలను తక్షణమే చెల్లించే విధంగా చూడాలని ఎండిఓ ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సూర్ణపాక నాగేశ్వరరావు, యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్, నాయకులు తిరుపతి, ప్రదీప్, రమేష్, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 12 :**

భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హౌస్ ఆఫ్ పార్లమెంట్ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా స్వీప్ అధికారి వెంకటేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్ రావు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని, ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి చెకింగ్ నివేదికల సమర్పించాలని, 85 సంవత్సరాల పై వయస్సు గల ఓటర్ల పోలింగ్ పాల్గొనే ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసే పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల పై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కరపత్రాలు ముందస్తుగా మన అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నిరంతరం పరిశీలించాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే అపోహలను ఏర్పాటు కప్పుల నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను సకాలంలో తప్పులు లేకుండా నమోదు చేసి సమర్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలోని ప్రముఖులను గుర్తించి వారిచే ఓటు ప్రాముఖ్యత పై అవగాహన వీడియోలు రూపొందించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకల్ల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల నూతన ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టిసారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. దివ్యాంగులు, మహిళలు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్లు, పి.వి.టి.జి సభ్యులందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. పోలింగ్ కేంద్రాల లోకేషన్, పేరు మార్పుల పై అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ఓటర్ల సంఖ్య ప్రకారం అవసరమైన మేర అదనపు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఆక్సిలరీ పరిధిలో ఓటు వేసే ఓటర్లకు ఆహ్వాన పత్రికలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ లో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పుల పై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు విఐపి ల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేవిధంగా చూడాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని సూచించారు. ఓటింగ్ శాతం గతంలో తక్కువ అయిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, తక్కువ కావడానికి గల కారణాలను తెలుసుకోవాలని కోరారు.







## సీఐ సానాథ్ శ్రీనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, మార్చి 13 :**

శామీర్ పెట్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బదిలీ పై వచ్చి పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ సానాథ్ శ్రీనాథ్ నీ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘతన్ అధ్యక్షులు తుం వేణు గోపాల్ రావు ఆధ్వర్యంలో మర్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరగింది ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి మండల సీనియర్ నాయకుడు ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్, మూడు చింతల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్రం బస్వా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మార్యల వీరేశం గుప్త, మండల యూత్ ప్రెసిడెంట్ కటికేల వైద్య నాథ్ పాల్గొన్నారు.

## తెట్టకుంట లో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

- అధికారులే చెప్పారు అని అంటున్న సదరు వ్యక్తి ....కృష్ణ



**జయభేరి, మార్చి 13:**

శామీర్ పేట్ మండలం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని తెట్టకుంటలో అక్రమంగా మట్టితవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే ధైర్యంగా ఇరిగేషన్ అధికారులే తీసుకెళ్లామన్నారని కృష్ణ అనే వ్యక్తి చెబుతున్నాడు . ఏక్కడ మట్టి ఉంటే అక్కడ తొవ్వి తీసుకెళ్తామని అంటు విచ్చల విడిగా మట్టి తవ్వకాలు చేపట్టి అక్రమంగా తరలిస్తున్నాడు. ఎవరి అండ చూసుకొని ఇలా అక్రమ మట్టి తరలిస్తున్నాడో అని కొందరి అభిప్రాయం . ఈ విషయం పై అధికారులను ఆరతీయగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పి చేతులు దులుపుకున్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. కుంటలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

## దేశాభివృద్ధికి మహిళలు వెన్నెముక లాంటివారు

- చాయ్ అమ్మే ఆడపడుచు ను సన్మానినిచిన న్యాయమూర్తి ఎస్.యన్.శ్రీదేవి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 12 :**

కుటుంబం సమాజంతో పాటు దేశాభివృద్ధి లో మహిళలు వెన్నెముక లాంటి వారని జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు.సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా వారిని పురుషులతో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహిళ వారోత్సవాల్లో భాగంగా కోర్టు ఆవరణ సమీపంలో గత 20 ఏళ్లుగా టీ దుకాణం నిర్వహిస్తూ నలుగురి సంతానాన్ని పెంచి పోషించిన శారద అనే మహిళను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఛైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కామారెడ్డి మంగళవారం సన్మానించారు. ఒంటరిగా ఉంటూనే ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోకుండా తన స్వశక్తితో కుటుంబ భాద్యతలను సక్రమంగా ముందుకు సాగిస్తున్న ఆమెను న్యాయమూర్తి అభినందించారు.ఆమెకు మరింత ధైర్యాన్ని కల్పించి బహుమతి ఇచ్చారు.మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.సమాజంలో మహిళలపై వివక్ష అనేక అనర్థాలకు దారితీస్తుంది అన్నారు. ఉన్నత ఆలోచనలు,ఆరోగ్యవంతమైన సమాజం మహిళ ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ వంచ చంద్రరెడ్డి, ఖాన్, శ్రావణ్, పోలీస్ లైసెన్ అధికారులు విట్టల్, హన్మండ్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- ప్రైవేటుకు ధీటుగా విద్యార్థులను తీర్చి దిద్దాలి
- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 12 :**

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కోరారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఈవో,ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,నోడల్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చి దిద్దాలనీ సూచించారు. తాను ఏ క్షణంలోనైనా ఏ పాఠశాలనైనా తనిఖీ చేస్తానని, ఎక్కడ తప్పు కనిపించినా సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- సింగరాయపల్లె, ఆరేపల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ
- ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**జయభేరి,కామారెడ్డి జిల్లా బ్యూరో,మార్చి 12:**


ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సింగరాయపల్లి,ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వారి మాతృమూర్తి స్వర్గీయ నీల విమల,పప్పుల రాములు,రాజమణి ల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను,పెన్నులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని,మానవ జీవితానికి సార్థకత సేవా మార్గంతోనే సాధ్యమని అన్నారు.విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను మేరకు నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంకం బాలకిషన్, ప్రధానోపాధ్యాయులు బైరయ్య,జిత్ లాల్, దేవేందర్ రెడ్డి,శ్రీనివాస్,రాజశేఖర్ రెడ్డి,కొండల్ రెడ్డి,విజయశ్రీ,స్వప్న,చరణ్ సింగ్,శేఖర్ లు పాల్గొనడం జరిగింది.



## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయడానికి విద్యార్థులకు భరోసా

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జయభేరి,కామారెడ్డి జిల్లా బ్యూరో,మార్చి 12:**



పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయడానికి భరోసా కల్పించాలని, నిర్దిష్టమైన ప్రణాళికలతో పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ కు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మార్చ్ 18 నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు కొనసాగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మంగళవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 11,962 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకోసం 62 కేంద్రాలు ఏర్పాటు చేసి సి.సి.కెమెరా నిఘాలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహిచాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వంద శాతం డ్యూయల్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి మాల్ ప్రాక్టీస్,కాపీయింగ్ కు తావివ్వకుండా చూసేలా ఇన్విజిలేటర్లకు తగు ఆదేశాలివ్వాలని చీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. విద్యార్థులు హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్ తో పరీక్షా సమయానినికి ఒక గంట ముందుగా చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించబడరని స్పష్టం చేశారు. పరీక్షా హాల్లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతించబడవని కూడా స్పష్టం చేశారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలు, మూసి వేయించాలని, జవాబు పత్రాలను పకడ్బందీగా తరలించాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డీఈఓ రాజు, పరీక్షల సహాయ కమీషనర్ లింగం, ఆర్టీసీ డిపో మేనేజెర్ ఇందిర, డిఎమ్ అండ్ ఎచ్ ఓ లక్ష్మణ్ సింగ్, పోలీసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులను చదువుకు దూరం చేయకండి..!


- గత ప్రభుత్వం లాగా కాలయాపన చేయకండి....!
- స్కాలర్షిప్స్ ని రిలీజ్ చేయండి
- పుట్ట భాస్కర్ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్, బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 12 :**

బాన్సువాడ నియోజకవర్గం గత ప్రభుత్వము విద్యార్థుల పట్ల విద్యా వ్యవస్థ పట్ల చేయిన నిర్లక్ష్యాన్ని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం చూడకూడదని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గ్రామీణ స్థాయి బీసీ,ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ నిరుపేద విద్యార్థుల కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాల పైనే చదువుకుంటున్నారు.కళాశాలలు కూడా వారిని ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాలు పైనే కాలేజీలో చేర్పించుకుంటున్నారు.ఇది అందరికీ తెలిసిన విషయమే కొన్ని సంవత్సరాలుగా ఉపకార వేతనాలు సరిగా ప్రభుత్వాలు రిలీజ్ చేయడం లేదు.దీని వలన అనేకమంది విద్యార్థులు చదువులని వదిలేశారు.కొంతమందిని కళాశాల యజమానాలు వారి యొక్క సర్టిఫికెట్స్ ను ఇవ్వకపోవడం వలన,డబ్బులు కట్టలేక సర్టిఫికెట్స్ పొందలేక, కూలీ పనులుకి కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.ఆడపిల్లలకి తల్లిదండ్రులు డబ్బులు పెట్టీ చదివించలేక పెళ్లిళ్లు చేసి అత్తవారింటికి పంపించేస్తున్నారు.దీనికి ముఖ్య కారణం గత ప్రభుత్వం చదువుల పైన,విద్యార్థుల పైన చూపించిన నిర్లక్ష్యమే....! అలాంటి నిర్లక్ష్యాన్ని ఈ ప్రభుత్వం చేయకూడదని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అతి తొందరలో స్కాలర్షిప్ ని విడుదల చేయాలని తెలుగు నాడు విద్యార్థుల సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

## ఎయిర్ పోర్ట్ లతో సమానంగా రైల్వేల అభివృద్ధి

- వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమం మంచి ఆలోచన
- ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 12 :**

ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ఎయిర్ పోర్ట్ లతో సమానంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది అని,వందే భారత్ వంటి రైలు వల్ల ప్రయాణం కూడా తొందరగా జరుగుతుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు.భారతీయ రైల్వే ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా (వన్ రైల్వే స్టేషన్ వన్ ప్రొడక్ట్) రూ.85,000 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా శంకుస్థాపన సందర్భంగా కామారెడ్డిలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమం మంచి ఆలోచన అని, ఈ కార్యక్రమం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారత రైల్వే వ్యవస్థ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# 48 లక్షల విలువైన నిలోఫర్ హాస్పిటల్లో

## అప్గ్రేడ్ చేసిన నియోనాటల్ ఐసియుని విరాళంగా అందించిన రోటరీ

- నెలకు 300 మందికి పైగా హైరిస్క్ పిల్లలు, ఒక సంవత్సరంలో 2500+ మంది దీని నుండి ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు.
- NICUని అప్గ్రేడ్ చేయడం వల్ల నిలోఫర్ హాస్పిటల్లో పసిపిల్లల చికిత్స సౌకర్యాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది



**జయభేరి, హైదరాబాద్, మార్చి 12 :**

రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ కలిసి నీలోఫర్ ఆసుపత్రికి "అప్గ్రేడ్ చేసిన నియోనాటల్ ఐసియు" (నవజాత శిశువుల ఇంటెన్సివ్ కేర్ నవీకరించబడింది ) ని అందించాయి. ఇది రోటరీ గ్లోబల్ గ్రాంట్ నెం. GG2456871 కింద జరిగింది.ఈ మేరకు నగరంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన లో రోటేరియన్లు వనశ్రీ ప్రొద్దుటూరు, లక్ష్మీనారాయణ దేశిని, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్ష, కార్యదర్శి; రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ అధ్యక్ష, కార్యదర్శి శ్రీవర్ధన్ గంటా, ఎన్.వెంకటరాజు తెలిపారు. నవజాత శిశువుల కోసం ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అభివృద్ధి చేయడంలో ఈ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ను రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్కు చెందిన రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ సర్వీస్ ప్రాజెక్ట్స్ సురేన్ పోరూరి ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ 1953లో స్థాపించబడిన గౌరవనీయమైన సంస్థ అయిన నీలోఫర్ హాస్పిటల్లో నియోనేట్ల (నవజాత శిశువుల) చికిత్స సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అధునాతన పరికరంలో అధికనాణ్యత ఇమేజింగ్ స్కానింగ్ మెషీన్లు, నియోనాటల్ ప్రోబ్స్తో కూడిన పల్స్ ఆక్సిమీటర్లు, మల్టీఛానల్ మానిటర్లు, TPీస్ రెసస్సిటేటర్లు, ఫోటోథెరపీ యూనిట్లు ఉన్నాయి. సిరంజి పంపులు, రిఫ్రిజిరేటర్లు, ప్రసవానికి ముందు, అనంతర సమస్యల యొక్క క్లిష్టమైన కేసుల యొక్క వేగవంతమైన, మరింత ఖచ్చితమైన రోగనిర్ధారణలను అందించే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. అధికరిస్క్ డెలివరీలలో వేగవంతమైన టర్న్ రౌండ్ సమయాన్ని అందించడం, అదనపు హైరిస్క్ డెలివరీలను అందించే సామర్థ్యాన్ని పెంపొందించడం, డెలివరీకి ముందు మరియు తర్వాత నియోనాటల్ కేర్పై మెరుగైన పర్యవేక్షణ మరియు నియోనాటల్ పరిస్థితులను బాగా అంచనా వేయడం ఈ పరికరాన్ని విరాళంగా ఇవ్వడం యొక్క ఉద్దేశ్యం. ఈ అప్గ్రేడ్(ఆధునీకరణ) ద్వారా, హైరిస్క్ ఉన్న శిశువులకు సమర్థవంతంగా చికిత్స చేయడానికి ఆసుపత్రి సామర్థ్యం మెరుగుపడుతుంది. దీని అర్థం ఎక్కువ సంఖ్యలో పిల్లలు ఇప్పుడు వారికి అవసరమైన క్లిష్టమైన సంరక్షణను పొందగలరు, వారి మనుగడ అవకాశాలను పెంచుతారు. వారి మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తారు.

ఈ ప్రాజెక్ట్ నుండి ప్రతి నెల సగటున 300 మందికి పైగా హైరిస్క్ బేబీలు, ఒక సంవత్సరంలో 2500+ మంది ప్రయోజనం పొందుతారు. ప్రాణాలను కాపాడటానికి, వారి అవసరమైన సమయంలో అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి అంకితభావంతో పని చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. నియోనాటల్ ICU అప్గ్రేడేషన్ ప్రాజెక్ట్ కేవలం వైద్య పరికరాలను అందించడమే కాదు; ఇది హాని కలిగించే నవజాత శిశువులు, వారి కుటుంబాల జీవితాలలో స్పష్టమైన మార్పును తీసుకురావడం రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ మరియు గ్లోబల్ విజార్డ్స్, రోటరీ క్లబ్లు సిమ్స్బ్యూగ్రాన్బీ, లివర్మోర్ & వెస్ట్వుడ్ విలేజ్ సహకారంతో రోటరీ గ్లోబల్ గ్రాంట్ ప్రాజెక్ట్ కింద చేసిన ప్రయత్నాల ముగింపును ఇటీవల ప్రారంభించిన ప్రాజెక్ట్ జరుపుకుంటుంది. 48 లక్షల విలువైన NICU కోసం. ఈ ఉదార సహకారం NICU సామర్థ్యాన్ని బాగా పెంచుతుంది, నవజాత శిశువులకు సరైన సంరక్షణను అందిస్తుంది. అన్ని వాటాదారుల సమిష్టి ప్రయత్నాలు సానుకూల మార్పును అందించడంలో, కమ్యూనిటీకి ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగుపరచడంలో సహకారం యొక్క శక్తిని నొక్కి చెబుతున్నాయి.

## ఎస్సై లంచం తీసుకున్నాడు

- వ్యాపారి ఆరోపణ

**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం:**

సిమెంట్ లారీల విషయంలో పదివేలు లంచం తీసుకున్నాడు అంటూ ములకలపల్లి ఎస్సై పై సిమెంట్ వ్యాపారి ఆరోపించాడు. ములకలపల్లి కి చెందిన కొంతమంది సిసి రోడ్డు నిర్మాణానికి తన వద్ద రెండు లారీలు సిమెంట్ కొనుగోలు చేయగా ములకలపల్లి చేరుకున్న లారీలను ఎస్సై స్టేషన్కు తరలించారని అమ్మకపు మరియు కొనుగోలు రసీదులు చూపించిన మూడు గంటల వరకు లారీలను విడిచిపెట్టకుండా 10000 లంచం ఇచ్చాకే లారీలను బయటకు వదిలారని ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలంటూ బాధితుడు తన ఆందోళన వ్యక్తం చేశాడు.

## కీసర మండల ఏఈ అరెస్ట్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 12:**

పనులు ఇస్తానని నమ్మించి కాంట్రాక్టర్ల నుండి భారీ మొత్తంలో డబ్బులు తీసుకొని పరారైన కీసర మండల మిషన్ భగీరథ AE రాహుల్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. మంగళవారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయంలో రాహుల్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎనమిది నెలల క్రితం కాంట్రాక్టర్ల నుండి దాదాపు రూ.15 కోట్లు తీసురకుని ఏఈ రాహుల్ పరారయ్యాడు. దీంతో తమకు న్యాయం చేయాలంటూ బాధితులు కీసర పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు.. ఏఈ రాహుల్ ను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. క్రమంలో దేశం విడిచి విదేశాలకు పారిపోతుండగా ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుకున్నారు. ఏఈ రాహుల్ ఏకంగా రూ.15 కోట్లు అప్పు చేసి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నించి ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుబడ్డాడు. ఆన్లైన్ గేమ్స్కు అలవాటు పడ్డ రాహుల్ మొదట వేల రూపాయలు బెట్టింగ్లో పెట్టి డబ్బులు రావడంతో లక్షల రూపాయలు బెట్టింగ్ లో పెట్టాడు. అదే సమయంలో కొంతమంది కాంట్రాక్టర్లను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను తీసుకున్నాడు. విషయం కాస్త ఉన్నతాధికారులకు చేరడంతో అతని సస్పెండ్ చేశారు. అంతేకాకుండా రాహుల్కు సహకరించిన అదే శాఖలోని ఇద్దరు మహిళలపై కూడా వేటు వేశారు అధికారులు.గతంలో నాగారం గ్రామపంచాయతీ ఉన్న సమయంలో ఎస్బీఐ బ్యాంక్ అకౌంట్ను దుర్వినియోగం చేసిన రాహుల్ కాంట్రాక్టర్లను ప్రభుత్వ బ్యాంక్ అకౌంట్ అని నమ్మించి కోట్ల రూపాయలను ఆ ఎకౌంట్లో జమ చేయించేలా చేశాడు. 2019 లో గ్రామపంచాయతీ నుండి నాగారం మున్సిపల్గా మారింది. అప్పటి గ్రామ పంచాయతీకి అధికారులు వాడిన బ్యాంక్ అకౌంట్ను ఉప్పల్లోని ఎస్బీఐ బ్రాంచ్కు చెందిన మేనేజర్తో సహా రాహుల్ వద్ద పనిచేసే శ్రీవాణి, సాయి ధరణిల సహకారంతో 2023 జనవరిలో కేవైసీ ను చేయించాడు. బ్యాంక్ అకౌంట్ నుండి ఏకంగా బెట్టింగులకు పాల్పడ్డాడు ఏఈ రాహుల్. ప్రభుత్వ బ్యాంక్ అకౌంట్ ను తన ఆధీనంలో పెట్టుకొని ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడి ఏకంగా 15 కోట్ల రూపాయలను మాయం చేశాడు. సుమారుగా 37 మంది పైగా కాంట్రాక్టర్లు డబ్బులు జమ చేసి మోసపోయినట్లుగా తెలుస్తోంది. ఈ కేసులో శ్రీవాణి, సాయి ధరణి పరారీలో ఉన్నారు.

## సీఏఏ అమలుపై ఆందోళనలు

**జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 12**

కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం ను నోటిఫై చేస్తూ సోమవారం నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ ల నుంచి భారత్ కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మన దేశ పౌరసత్వాన్ని కల్పించడమే లక్ష్యంగా నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, ఈ చట్టం అమలుపై బీజేపీ ప్రభుత్వంపై విపక్ష నేతలు ఎదురుదాడికి దిగారు. కొందరు ఈ చట్టం అమలుకు మద్దతు తెలుపుతుండగా.. మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. కాగా, ఈ చట్టం అమలుపై తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత దళపతి విజయ్ తాజాగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అటు, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, కేరళ సీఎం విజయన్ కేంద్ర నిర్ణయంపై మండిపడ్డారు. కొందరి పట్ల వివక్ష చూపేలా ఉంటే దీన్ని అమలు చేయబోమని స్పష్టం చేశారు. కాగా, 2014 డిసెంబర్ 31 కన్నా ముందు హింసకు గురై భారత్కి శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులే ఈ చట్టం పరిధిలోకి వస్తారు. హిందువులు, జైనులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలకు పౌరసత్వం కల్పించనున్నారు.భారత పౌరసత్వ సవరణ చట్టం 2019 ఆమోద యోగ్యం కాదని తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం అధినేత దళపతి విజయ్ అన్నారు. 'దేశంలోని పౌరులందరూ సామాజిక సామరస్యంతో జీవించే వాతావరణంలో భారత పౌరసత్వ సవరణ చట్టం 2019 వంటి చట్టాన్ని అమలు చేయడం ఆమోదయోగ్యం కాదు. రాష్ట్రంలో దీన్ని




అమలు చేయకూడదని కోరుతున్నా. ఈ అంశంపై ప్రభుత్వ నేతలు ప్రజలకు హామీ ఇవ్వాలి.' అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తమిళనాడులో చట్టాన్ని అమలు చేయకుండా చూడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.పౌరసత్వ సవరణ చట్టాన్ని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ కేంద్ర నిర్ణయంపై మండిపడ్డారు. ప్రజలపై వివక్ష చూపే విధంగా ఉంటే తాను అడ్డుకుంటానని అన్నారు. బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో సున్నిత అంశమని, ఎన్నికల ముందు తాను అశాంతిని కోరుకోవడం లేదని వెల్లడించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరమే ఈ అంశంపై పూర్తిగా మాట్లాడుతానని పేర్కొన్నారు.పౌరసత్వ సవరణ చట్టం మతాల మధ్య విభేదాలు సృష్టిస్తుందని కేరళ సీఎం పినరయి విజయన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టం ముస్లింలను రెండో స్థాయి పౌరులుగా మారుస్తాయని.. దీన్ని రాష్ట్రంలో అమలు కాకుండా చూస్తామని స్పష్టం చేశారు. మతాల మధ్య విభజనకు వ్యతిరేకంగా కేరళ నిలబడుతుందని చెప్పారు. కాగా, సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్లపై కీలక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దాని దృష్టి మరల్చేందుకే సీఏఏ ప్రకటన చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. 'సీఏఏ చట్టం ఆమోదం పొందిన తర్వాత నిబంధనల రూపకల్పనకే మోదీ ప్రభుత్వం నాలుగేళ్ల 3 నెలల సమయం తీసుకుంది. సరిగ్గా ఎన్నికల ముందు ఓట్లను చీల్చేలా ప్రణాళిక రచించి ఇప్పుడు తీసుకువచ్చింది. ముఖ్యంగా బెంగాల్, అసోంలో ఓట్లను చీల్చేలా ఈ సమయాన్ని ఎంపిక చేసింది.' అని పేర్కొన్నారు. సీఏఏ నిబంధనలను ఐదేళ్లుగా ఎందుకు పెండింగ్ పెట్టారని, ఎన్నికల ముందే ఎందుకు అమలు చేస్తున్నారని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. మతం ఆధారంగా కాకుండా హింసకు గురైన వారికి ఆశ్రయం ఇవ్వాలని కోరారు. ముస్లింలే లక్ష్యంగా సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్పీఆర్ తెచ్చారని ఆరోపించారు. సీఏఏపై తమ అభ్యంతరాలు అలాగే ఉన్నాయని వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో డీఎస్పీ ప్రణీత్ రావు అరెస్ట్

- నాటి ఇంటెలిజెన్స్ చీఫ్కు నోటీసులు ఇచ్చే చాన్స్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 12:**

మాజీ డీఎస్పీ ప్రణీత్రావ్ ను సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్ల కాల్స్ ను ట్యాప్ చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్రావ్పు అడిషనల్ ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై ఐపీసీ 409,427,201 సహా ఐటీ ఆక్ట్ సెక్షన్ 65,66,70 ప్రకారం వివిధ కేసులు నమోదు చేశారు.ప్రణీత్ రావ్ ఎవరి ఫోన్లను ట్యాప్ చేశాడో తెలుసుకునేందుకు.. వాట్సాప్ చాటింగ్, కాల్ డీటెయిల్స్, డేటా రీట్రీవ్ చేస్తున్నారు. గత BRS ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్రావ్పై ఆరోపణలు నేపథ్యంలో.. ఆయనతో పాటు పలువురి కేసులు నమోదు చేశారు అధికారులు. ముఖ్యంగా ప్రణీత్రావు ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేసాడనే కోణంలో కీలక సమాచారాన్ని రాబడుతున్నారు పోలీసులు. ప్రణీత్రావుకు సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతోంది.ప్రణీత్రా



వుకు సహకరించిన అధికారులకు నోటీసులు ఇచ్చి.. విచారణ జరపనున్నారు పంజాగుట్ట పోలీసులు. ఈ కేసులో ప్రణీత్రావు కేసును సీఐడీకి లేదా సిట్కు బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు ట్యాప్ చేసిన ఫోన్లలో అత్యంత కీలకమైన విషయాలు ఉన్నాయని.. చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ప్రతిపక్ష నేతలు డబ్బులు తరలిస్తే.. ఆ విషయం ట్యాపింగ్ ద్వారా తెలుసుకుని.. ప్రణీత్ రావు .. పోలీసు బృందాలకు సమాచారం ఇచ్చేవారు. వారు పట్టుకునేవారు. గతంలో పెద్ద ఎత్తున విపక్షాలకు చెందిన వారి నగదు మాత్రమే పట్టుబడేదని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ప్రణీత్రావు భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. అంతేకాదు.. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సస్పెండ్ అయిన ప్రణీత్ రావ్.. డ్యూటీ సమయంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కార్యాలయం నుంచి సుమారు 42 హార్డ్ డిస్క్ లను మాయం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే 1610 పేజీల కాలే డేటాను కూడా తగలబెట్టినట్లు నిర్థారించారు. కీలకమైన ఎస్ఓటీ లాకర్ రూమ్ లోని ఫైల్స్, కీలక నేత ఫోన్ ట్యాపింగ్ డేటా సహా.. కాల్ రికార్డులు, కొన్ని ఐఎంఈఐ నంబర్లతో పాటు ఐపీడీఆర్ డేటాని సైతం ట్రాష్ చేసినట్లు విచారణలో వెల్లడైంది.ప్రణీత్రావు ప్రమోషన్ సైతం ఇప్పుడు వివాదస్పదమవుతోంది. అడ్డదారిలో ప్రణీత్రావు డీఎస్పీగా ప్రమోషన్ పొందారని.. పోలీసు శాఖలో యాక్సిలరేటెడ్ ప్రమోషన్స్ పై DSP గంగాధర్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు . మావోయిస్టులకు సంబంధించి ఆపరేషన్స్లో కీలకంగా వ్యవహరించిన అధికారులకు యాక్సిలరేటెడ్ ప్రమోషన్ ఇస్తారు. ప్రణీత్ రావు ఎలాంటి నక్సలైట్ ఆపరేషన్ చేయకపోయినా..అడ్డదారిలో డిఎస్పిగా ప్రమోషన్ పొందారని DSP గంగాధర్ ఫిర్యాదు చేశారు.



## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం లో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న దేవరకొండ ప్రాంతాన్ని మంత్రివర్గంలో చోటు కల్పించాలని కొండమల్లేపల్లి మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్ ఇవ్వాలని కోరారు. దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న దేవకొండ ప్రాంతాన్ని ఎస్ ఎల్ బి సి పూర్తి కావాలన్న బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలని నీలం శ్రీనివాస్ యాదవ్ అన్నారు దిగువ ప్రాంతాలకు సాగు తాగునీరు అందించడం బాలు నాయక్ వల్లనే జరుగుతుందని ఆయన కోరారు ఈ ప్రాంతంలో రోడ్డు మార్గం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో గిరిజన తెగులు చెందిన కోయ సమాజి వర్గానికి మంత్రి పదవి ఇచ్చిన విషయం తెలిసిందే కానీ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగులకు చెందిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన గిరిజన వారు ఎక్కువ శాతం ఉన్నారు. లంబాడి సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని తెలిపారు గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజాసేవకుడిగా పనిచేసి మాజీ ఎమ్మెల్యేగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా నిన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా 30 వేల మెజార్టీతో గెలిచిన బాలునాయక్ కు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకుడిగా పని చేశారు ప్రజా సంఘాలలో సభ్యుడిగా ఎంతో అనుభవం కలిగిన ప్రజా నాయకుడు తాను పదవుల్లో ఉన్న సమయంలో ఎలాంటి పొరపాటు చేయని నీతి నిజాయితీగా పరుడుగా అన్ని పదవులు నిర్వహించిన నేటికీ దేవరకొండ ప్రాంతంలో సొంత ఇల్లు లేని నాయకుడిగా ఉన్నాడు. అతని పేరు మీద ఎలాంటి ఆస్తులు లేని నాయకుడంటే దేవరకొండ ఎమ్మెల్యే అని ఆయన కోరారు.

## ఉదయా అదిత్యభవన్ లో మహిళా దినోత్సవ వారోత్సవాలు




**జయభేరి, నల్గొండ :**

నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా ఉదయా అదిత్యభవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళల ఆర్థికాభివృద్ధి సహాకారం దేశ పురోభివృద్ధికి శ్రీకారం అనే నినాదంతో ముందుకు నడవాలని ఆమె అన్నారు.స్త్రీ లేకపోతే మనకు గమనమే లేదు,స్త్రీ లేకపోతే జీవం లేదు,స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని ఆమె అన్నారు.నేటి సమాజంలో ఆడ మగ అనే తేడా లేకుండా సమానమైన హాక్కులు సాధించాలని ఆమె కోరుకున్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఉత్తమ మహిళలకు అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హారి చందన,జిల్లా మహిళా అభివృద్ధి అధికారి సక్కుబాయి,జిల్లా వైద్యాధికారి కొండల్ రావు, సి.డి.పి.ఓలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీ కీ బిగ్ షాక్

- కరుడు కట్టిన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు అతిమముల రమేష్ గుప్తా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకుడు బిఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా



**జయభేరి, కామారెడ్డి, మర్చి 12:**

అవమానం పరిచిన బి ఆర్ ఎస్ పార్టీ దీనికి ముఖ్య కారణం బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చంద్రశేఖర రావు, కామారెడ్డిలో బిఆర్ఎస్ పార్టీ బంగారు తెలంగాణ (BTeam) మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తో సహా పలువురు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు ఉద్యమకారులను అణిచివేసిన కామారెడ్డి నియోజకవర్గ (BTeam) ఉద్యమాల గడ్డ కామారెడ్డి లో నాడు టి.ఆర్.ఎస్ నేడు బి.ఆర్.ఎస్ 2001 నుండి 2024 వరకు అలుపెరగకుండా సేవచేసిన ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో మొన్నజరిగిన ఎలక్షన్లలో బి.ఆర్.ఎస్ ఓటమితో మనస్థాపానికి గురై అధిష్టానం ఇప్పటికి కూడా పసిగట్టలేక పోతుంది అనే ఉద్దేశ్యంతో పార్టీమరలనే ఆలోచనలో ఉన్నట్టు పత్రిక ముకంగా తనావేదన వ్యక్తంచేశారు.






# పంచ కళ్యాణి తీసుకొచ్చా..

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. పరశురామ్ దర్శకుడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ కథానాయిక. ఏప్రిల్ 5న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. మంగళవారం ఈ సినిమా నుంచి 'కల్యాణి వచ్చా వచ్చా..' అనే రెండో గీతాన్ని విడుదల చేశారు. పెళ్లి నేపథ్యంలో వచ్చే ఈ పాటను అనంత శ్రీరామ్ రచించగా.. మంగ్లీ, కార్తీక్ ఆలపించారు. గోపీసుందర్ స్వరాలను అందించారు. 'కల్యాణి వచ్చా వచ్చా..పంచ కల్యాణి తెచ్చా తెచ్చా..సింగారీ చెయ్యందించా.. ఏనుగంబారీ సిద్ధం గుంచా..' అంటూ పెళ్లి సందడికి అద్దం పడుతూ సాగిందీ గీతం. పెళ్లి నేపథ్యంలో ఈ పాట సినిమాలో ప్రధానాకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: కేయూ మోహనన్, సంగీతం: గోపీసుందర్, ఆర్ట్: ఏ.ఎస్. ప్రకాష్, రచనదర్శకత్వం: పరశురామ్ పెట్ల.

# చక్కనమ్మ ఎట్టకేలకు చిక్కింది

ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో 'శీలావతి' సినిమా చేస్తూ బిజీగా ఉన్న అనుష్క పనిలో పనిగా ఓ మలయాళ సినిమాను కూడా ఓకే చేసింది. సినిమా పేరు 'కథనార్ – ది వైల్డ్ సోర్సెరర్'. రోజిన్ థామస్ దర్శకుడు. రీసెంట్‌గా అనుష్క ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నది. దీనికి సంబంధించిన ఫొటోలను ఆ చిత్ర దర్శకుడు తన వ్యక్తిగత సాంఘిక మాధ్యమంలో పోస్ట్ చేశాడు. 'కథనార్'లో అనుష్క శెట్టి భాగమయ్యారు. ఆమెతో వర్క్ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అని కామెంట్ కూడా పెట్టారు. విశేషమేంటంటే.. ఈ ఫొటోలో అనుష్క లుక్ చూసి అందరు ఆశ్చర్యపోతున్నారు. కారణం ఆమె సన్నబడి చాలా అందంగా కనిపిస్తున్నారు. మళ్లీ ఒకనాటి అనుష్కలా మారిపోయారు స్వీటీ. ఇది నిజంగా ఆమె అభిమానులకు శుభవార్తే. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతున్నది.





## చిరంజీవి ప్లాన్ వర్కవుట్ అవుతుందా..

# మెగా ఆఫర్ ఎవరికి రాబోతుంది..?

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభరలో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. కొల్లూరులో గుంటూరు కారం కోసం వేసిన ఇంటి సెట్లో చిరంజీవి సినిమా షూట్ జరుగుతుంది. ఇందులో త్రిష మెయిన్ హీరోయిన్‌గా నటిస్తుంటే.. సురభి, ఈషా చావ్లా, ఆషికా రంగనాథ్ లాంటి హీరోయిన్లు చిరంజీవి చెల్లెల్లుగా నటిస్తున్నారు. జగదేకవీరుడు అతిలోకసుందరి, అంజి సినిమాల తర్వాత చిరంజీవి నటిస్తున్న సోషల్ ఫాంటసీ మూవీ ఇదే. దీనికోసం దాదాపు 200 కోట్ల బడ్జెట్ పెడుతున్నారు యూవీ క్రియేషన్స్. ఇప్పటివరకు మెగాస్టార్ మీద అంత బడ్జెట్ పెట్టిన నిర్మాతలు ఎవరూ లేరు.. కానీ కథ మీద నమ్మకంతో అంత భారీ బడ్జెట్ పెట్టడానికి రెడీ అయ్యారు నిర్మాతలు. ఇదిలా ఉంటే ఈ సినిమా చేస్తూనే మరొక సినిమా కూడా చేయాలని మెగాస్టార్ ఆలోచిస్తున్నాడు. దాని కోసమే కథ చెప్పే దర్శకుడి కోసం వెయిట్ చేస్తున్నాడు చిరంజీవి. నిన్న మొన్నటి వరకు అనిల్ రావిపూడి, చిరంజీవి సినిమా కన్ఫామ్ అనుకున్నారు కానీ ఇప్పుడు వెంకటేశ్ దగ్గరికి వెళ్లిపోయాడు అనిల్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సంక్రాంతికి కలుద్దాం అనే సినిమా వస్తుంది. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. 2025 సంక్రాంతి లక్ష్యంగా చేసుకొని అనిల్ రావిపూడి సినిమా రాబోతుంది. ఇప్పటికే ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 సినిమాలు బాగానే వసూలు చేశాయి. ఇప్పుడు హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు వెంకటేశ్, అనిల్ రావిపూడి. అనిల్ సినిమా మిస్ అయిపోవడంతో ఇంకో దర్శకుడు కోసం వెయిట్ చేస్తున్నాడు చిరంజీవి. ఈ క్రమంలోనే ఆయన కోసం తమిళ దర్శకుడు హరి ఒక కథ సిద్ధం చేసినట్టు ప్రచారం జరుగుతుంది. అయితే దాన్ని మెగాస్టార్ వింటాడా లేదా అనే సందేహాలు లేకపోలేదు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో తెలుగులో తమిళ దర్శకులకు టైం పెద్దగా కలిసి రావడం లేదు. లింగుస్వామి, మురుగదాస్, వెంకట్ ప్రభు సహా చాలా మంది దర్శకులు తెలుగులో సినిమాలు చూసి చేతులు కాల్చుకున్నారు. అందుకే ఇప్పుడు తమిళ దర్శకులతో పని చేయడానికి చిరంజీవి పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఇదే క్రమంలో హరీశ్ శంకర్ కూడా చిరంజీవితో సినిమా చేయాలని చాలా కాలంగా వెయిట్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఈయన రవితేజ హీరోగా మిస్టర్ బచ్చన్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ పూర్తి కాగానే చిరంజీవికి కథ చెప్పాలని చూస్తున్నాడు. ఒకవేళ ఈ కాంబినేషన్ వర్కౌట్ అయితే మాత్రం ఒకవైపు విశ్వంభర చేస్తూనే మరోవైపు హరీశ్ శంకర్ సినిమా కూడా చేయాలని ప్లాన్ చేస్తున్నాడు చిరంజీవి. దర్శకుడు ఎవరైనా పర్వాలేదు కానీ ఖచ్చితంగా ఒకేసారి రెండు సినిమాలు చేయాలి అని మాత్రం మెగాస్టార్ ఆలోచన. దానికి కారణం కూడా లేకపోలేదు. విశ్వంభర సోషియో ఫాంటసీ కావడంతో అందులో విజువల్ ఎఫెక్ట్స్ ఎక్కువగా ఉంటాయి. దాంతో చిరంజీవికి పని తక్కువగా ఉంటుంది. అందుకే ఒకేసారి రెండు సినిమాలు చేస్తే ఒక పని అయిపోతుంది అనేది మెగాస్టార్ ఆలోచన. మరి ఆయనకు కథ చెప్పే ఆ దర్శకుడు ఎక్కడ ఉన్నాడో చూడాలి.

# సాంకేతిక సంచలనం వార్ 2

సాంకేతికత ఏ స్థాయికి చేరిందంటే.. హీరోలు లేకుండానే హీరోలకు సంబంధించిన సీన్స్ తీస్తున్నారు. ఒకట్రెండు సీన్స్ కాదు.. ఏకంగా షెడ్యూల్సే చేస్తున్నారు. ప్రస్తుతం యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న సినిమా 'వార్ 2'. ఇందులో హృతిక్‌రోషన్, ఎన్టీయార్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే హృతిక్ షూటింగ్‌లో అడుగుపెట్టారు. షూటింగ్ మొత్తం స్టూడియోలోనే గ్రీన్‌మ్యాట్‌లో తీస్తున్నారు దర్శకుడు అయాన్ ముఖర్జీ. ఏప్రిల్ నుంచి మే చివరి వరకు తారక్‌పై సన్నివేశాల చిత్రీకరణ ఉంటుంది. విశేషమేంటంటే.. ఈ సినిమాకు సంబంధించిన రెండు భారీ ఓవర్సీస్ షెడ్యూళ్లను లీడ్ యాక్టర్స్ లేకుండానే బాడీ డబుల్‌స్‌తో ఇప్పటికే పూర్తి చేశారట దర్శకుడు అయాన్ ముఖర్జీ. బాడీ డబుల్స్‌తో చిత్రీకరించిన ఆ సన్నివేశాలకు అధునాతన వీఎఫ్ఎక్స్ సాంకేతికతను ఉపయోగించి ముఖాలను మార్చేయడం జరుగుతుందని యూనిట్ వర్గాల సమాచారం. పెద్దగా హీరోలకు శ్రమ నివ్వకుండా, వారి బ్రాండ్ ఇమేజ్‌ని మాత్రమే వాడుకుంటూ టెక్నాలజీతో సినిమాను పూర్తి చేయడం ఇక్కడ ఆసక్తికరమైన విషయం. యష్‌రాజ్ ఫిల్మ్స్ వారు కేవలం వీఎఫ్ఎక్స్ వర్క్ కోసమే 8 నెలలు సమయం కేటాయించినట్టు విశ్వసనీయ సమాచారం.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com